వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 101
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
జనవరి 08, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## పేదల ఆరాధ్యుడు.. డాక్టర్ మడిపెద్ది వెంకన్న

- సేవే ఆయన మార్గం
- వెంకన్న ఎదిగిన తీరు అసామాన్యం
- వైద్యుడిగా పేదల గుండెల్లో చెరగని ముద్ర

7లో..




వివరాలు2లో..

# అంతా నా ఇష్టం

## దర్జాగా రోడ్డు ఆక్రమణ

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో పలుకుబడి, డబ్బులు ఉన్నోళ్లదే రాజ్యం అన్నట్లుగా సాగుతోంది. వారు నిబంధనలు అతిక్రమించినా పట్టించుకునేవారే కరువయ్యారు. ప్రజలకు ఉపయోగ పడాల్సిన రోడ్డును సగానికి సగం ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేసినా చోద్యం చూస్తున్నారు. వీధిలోకి అంబులెన్స్ రావడం కూడా కష్టంగా మారిందంటూ స్థానికులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా గ్రేటర్ అధికారుల్లో ఉలుకూ పలుకూ లేదు. అంతా నా ఇష్టం అన్నట్లుగా రోడ్డును, మురుగు కాలువను కబ్జా చేసి గృహ నిర్మాణం చేసినా చర్యలు చేపట్టాల్సిన బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహించడం వెనుక ఉన్న రహస్యమేంటో ఎవరికీ అర్థం కావడం లేదు. నగరంలోని 27వ డివిజన్ గిర్మాజీపేట అప్పని వారి వీధిలో నెలకొన్న పరిస్థితిపై ఇప్పటికే మహా నగరపాలక సంస్థతోపాటు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించినా గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు మండి పడుతున్నారు. గ్రీవెన్స్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలంటూ ఒకవైపు ఉన్నతాధికారులు పేర్కొంటున్నా కింది స్థాయి ఉద్యోగులు మాత్రం వాటిని బుట్టదాఖలు చేయడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

-వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

- మురుగు కాలువపైనే నిర్మాణాలు
- గిర్మాజీపేట అప్పనివారి వీధిలో ఇష్టారాజ్యం
- గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- అంబులెన్స్ కు దారిలేక ఇబ్బందులు
- బల్దియా అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం



## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు రండి

### మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

ఈ నెల 11 నుంచి 18 వరకు నిర్వహించనున్న ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు. బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసం ఆమెను కలిసి వేదమంత్రాల నడుమ శాలువా కప్పి సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు ఆధ్వర్యంలో మంత్రికి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, ఉత్సవ ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో నాగేశ్వర రావు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, హైదరాబాద్

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



8లో..

- యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించాలి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



8లో..

## సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

- ఒప్పించిన టీజీపీఏ
- వేదికపైనుంచే ప్రకటన




8లో..

## ప్రియాంకపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- రమేష్ బిదూరిని సస్పెండ్ చేయాలి
- టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో నిరసన

# అంతా నా ఇష్టం దర్జాగా రోడ్డు ఆక్రమణ





- మురుగు కాలువపైనే నిర్మాణాలు
- గిర్మాజీపేట అప్పనివారి వీధిలో ఇష్టారాజ్యం
- గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- అంబులెన్స్ కు దారిలేక ఇబ్బందులు
- బల్దియా అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** వరంగల్ మహా నగరం దినదినాభివృద్ధి చెందుతోంది. దానికి అనుగుణంగా కొత్తకొత్త కాలనీలు, ప్రాంతాలు పుట్టుకొస్తున్నాయి. పెరుగుతున్న జనాభాను అనుగుణంగా నూతన భవంతులు వెలుస్తున్నాయి. అయితే బల్దియా పరిధిలో ఇష్టారాజ్యంగా గృహ నిర్మాణాలు సాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చల విడిగా నిర్మాణాలు చేస్తున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. కొందరు బల్దియా నుంచి అనుమతులు పొందినా నిబంధనలను పాతరేస్తున్నారు. ప్లాన్ పై ఉండేది ఒకటైతే..నిర్మాణం మరో మాదిరిగా ఉంటోంది. ఇంత జరుగుతున్నా చర్యలు చేపట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు పెద్దగా చర్యలు చేపట్టకపోవడం అక్రమదారులకు కలిసొస్తోంది.

### అప్పనివారి వీధిలో..

నగరంలోని 27వ డివిజన్ గిర్మాజీపేట అప్పనివారి వీధిలో రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మాణం చేసినా బల్దియా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. 1981లో స్థానికంగా ఇంటి నిర్మాణం కోసం అనుమతి తీసుకున్న సమయంలో 19 ఫీట్లు ఉన్న రహదారి కొంతమంది ఆక్రమణదారుల కారణంగా 10 ఫీట్లకంటే చిన్నదిగా మారింది. బల్దియా నిబంధనల మేరకు నూతనంగా గృహ నిర్మాణాలు చేసేవారు సెట్ బ్యాక్ తీసుకొని కొత్త నిర్మాణాలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఇవేమీ పట్టించుకోకుండా ఉన్న రోడ్డునే సగానికిసగం ఆక్రమించి శాశ్వత నిర్మాణం చేపట్టినా బల్దియా కండ్లు మూసుకొని ప్రేక్షకపాత్ర వహించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా..

గిర్మాజీపేటలోని అప్పనివారి వీధిలో రోడ్డు వెడల్పు విషయంలో అక్రమాలు జరిగాయంటూ స్థానికులు బల్దియా ప్రధాన కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో 11 నవంబర్ 2025లో ఫిర్యాదు చేశారు. అదే రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కూడా తమ ఫిర్యాదును అందించారు. రహదారిని ఆక్రమించడంతో 19 ఫీట్లు ఉండాల్సిన రహదారి నేడు కేవలం 8 ఫీట్లకు తగ్గింది. దీంతో ఈ రహదారి గుండా అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ కూడా వచ్చే దారి లేకుండా పోయిందంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై బల్దియా అధికారులు స్పందించక పోవడంతో తిరిగి 25 నవంబర్ 2024లో మరోమారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అప్పటికీ స్పందన లేకపోవడంతో తిరిగి 16 డిసెంబర్ 2024లో గ్రేటర్ లో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు ఇచ్చారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులన్నీ బుట్టదాఖలు కాగా 19 ఫీట్ల రహదారి ఎనిమిది ఫీట్ల గల్లి లాగా మారిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువను ఆక్రమించి నిర్మించిన భవనాన్ని తొలగించి రహదారి లైన్ క్లియర్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# బీజేపీ తలుచుకుంటే.. రోడ్లపై తిరుగలేరు

- కాంగ్రెస్ నేతలకు ప్రదీప్ రావు వార్నింగ్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్లపై తిరుగలేరని ఆపార్టీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం వరంగల్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కుర్చీని కాపాడుకునేందుకు బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలతో దాడి చేయించారని ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలోని 20 కి పైగా రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ పార్టీ సిద్ధాంతాల కట్టుబడి ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధతో ఉంటున్నారన్నారు. మా కార్యకర్తలు తలుచుకుంటే దేశంలోనే ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయాలను విడిచిపెట్టారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, తాబేటి వెంకట్ గౌడ్, ఎరుకల రఘునాథ్ రెడ్డి, గడల కుమార్ జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్ సింగ్, వివిధ మోర్చాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఇందిరమ్మ ఇళ్లపై అధికారులతో సమీక్ష



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఇండ్లులేని వారిని, అత్యంత నిరుపేదలకు గుర్తించి, వార్డు, గ్రామ సభలో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పెండింగ్ లో ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని పిలిపించి వివరాలు సేకరించి సర్వే పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని దూపకుంట, పైడిపల్లి, రాయపర్తి, తిమ్మాపూర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయుటకు గాను నియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యత లేకపోతే చర్యలు..

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. బుధవారం రంగశాయిపేట ఉన్నత ప్రాథమిక పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. పాఠశాల గదులను, మధ్యాహ్న భోజనం షెడ్డును, మరుగుదొడ్లు ఉన్న ప్రాంతంలో నిల్వ ఉన్న మురుగు నీటిని పరిశీలించి అక్కడి అపరిశుభ్రతపై ప్రధానోపాధ్యాయులు శారదాబాయిని మందలించారు. పాఠశాల పరిసరాల్లో ఉండాల్సిన పిల్లలు రోడ్లపై ఎందుకు కనిపిస్తున్నారంటూ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. పాఠశాల గేటును సమయానుసారం తెరువాలన్నారు. అనంతరం అంగన్వాడిలోని రికార్డులు పరిశీలించి పిల్లల వయసుకు తగిన వెయిట్ ఉండాలని ఆయాకు ఆదేశించారు. అదే విధంగా డిగ్రీ, జూనియర్ కళాశాలను సందర్శించి పరిసర ప్రాంతాల్లో చెట్ల పొదలు లేకుండా శుభ్రంగా ఉండేలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్, హయ్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి నవీన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల సిబ్బంది, ఆయాలు, స్కూల్ యాజమాన్యం, టీజీఈడబ్ల్యూఐడీ ఈఈ జనార్ధన్ రెడ్డి, డీఈ రాజేందర్, ఏఈ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సంచలన చోరీ కేసు

- 24 గంటల్లో ఛేదించిన జిల్లా పోలీసులు
- రూ.17.60 లక్షల బంగారు, వెండి రూ.8.90 లక్షల నగదు స్వాధీనం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నర్సింహుల పేట మండల కేంద్రంలో జరిగిన జిల్లాలో సంచలనం సృష్టించిన చోరీ కేసును 24 గంటల్లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రూ.17 లక్షల 60 వేల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, 8 లక్షల 90 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ వెల్లడించారు. కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించి.. నగదు పురస్కారాలను అందజేశారు. నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన ఎర్నాగి సీతారాములు మధ్యాహ్నం సమయంలో ఇంటికి




తాళం వేసి పరిచయస్తుడి ఇంటికి భోజనానికి వెళ్లాడు. ఒంటి గంట తరువాత భోజనం చేసి ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళాలు పగలగొట్టి.. ఇంట్లోని విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదు చోరీ జరిగింది. బాధితుడి కుమారుడు నర్సింహులపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక సీసీఎస్ పోలీస్ సిబ్బంది అన్ని కోణాల్లో పరిశీలించి విచారణ చేపట్టారు. సీతారాములు మధ్యాహ్నం ఎవరి ఇంటికి భోజనానికి వెళ్లాడు. ఆ సమయంలో ఆ ఇంటి వద్ద ఎవరెవరు ఉన్నారనే కోణంలో విచారణ చేసి ఓ నిర్ణయానికి వచ్చారు. భోజనానికి ఆహ్వానించిన కోటగిరి రవిని అనుమానించి అదుపులోకి తీసుకొని పోలీస్ శైలిలో విచారించారు. వెంటనే చేసిన నేరాన్నిరవి ఒప్పుకున్నాడు. చోరీ చేసిన సొత్తును బావి వద్ద దాచినట్లు పోలీసులకు చెప్పాడు. వెంటనే పోలీసులు బావి వద్దకు చేరుకొని చోరీ చేసిన బంగారు, వెండి ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకుని రవిని రిమాండ్ కు తరలించారు. ఈ మీడియా సమావేశంలో తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు

# సంక్రాంతి పండుగకు 660 ప్రత్యేక బస్సులు

◆ వరంగల్ రీజనల్ మేనేజర్ డి.విజయభాను

వరంగల్ వాయిస్, హనుమకొండ : సంక్రాంతి పండుగ సందర్భంగా వరంగల్ రీజియన్ ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ఈ నెల 7 నుంచి 13 వరకు మొత్తం 660 ప్రత్యేక బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఎం విజయభాను మాట్లాడుతూ ఈ సంవత్సరం మహాలక్ష్మి పథకం దృష్ట్యా ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా వరంగల్ రీజియన్ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. హనుమకొండ నుంచి ఉప్పల్, పరకాల, భూపాలపల్లి, కాలేశ్వరం, నర్సంపేట, మహబూబాద్, తొర్రూరు, జనగామకు కూడా ప్రత్యేక బస్సులు నడపబడునని డిపోల వారీగా ఉప్పల్ కు నడిపే ప్రత్యేక బస్సుల వివరాలు హనుమకొండ 90, జనగామ 90, వరంగల్1 -92, వరంగల్-2, 92,మహబూబాద్ 56, నర్సంపేట 56, పరకాల 56, తొర్రూరు 74, భూపాలపల్లి 54, మొత్తం 660 ప్రత్యేక బస్సులు ఉప్పల్ నుంచి హనుమకొండకు సంక్రాంతి సందర్భంగా నడపబడునని తెలిపారు. ఈసారి కొత్తగా ప్రవేశపెట్టబడిన ఎలక్ట్రిక్ బస్సులు కూడా ప్రయాణికుల సౌకర్యార్థం



ఉప్పల్ హనుమకొండ రూట్ లో నడపబడునని, ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ముఖ్య బస్ స్టేషన్ల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు దిశా నిర్దేశం చేయుటకు సూపర్ వైజర్లను నియమించడం జరిగిందన్నారు. ఉప్పల్ నుంచి ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది కాబట్టి అక్కడ ప్రయాణికుల సౌకర్యార్థం టెంట్లు, షామియానాలు, తాగునీరు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. 24 గంటలు ఆఫీసర్లు, సిబ్బంది ప్రయాణికుల సేవలందించేందుకు పనిచేయడం జరుగుతుందని, ఇవే కాకుండా హనుమకొండ నుంచి కొత్తకొండకు, వరంగల్ నుంచి ఐనవోలుకు, జనగామ నుంచి కొమరవెల్లికి జాతర సందర్భంగా పండుగ రోజులలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపబడునని తెలిపారు. ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకొనుటకు ఈ ప్రత్యేక బస్సులను వినియోగించుకోగలరని ముందస్తు రిజర్వేషన్ల కోసం www.tgsrtcbus.in సంప్రదించవచ్చని ఆర్ఎం కోరారు.

# నూతన కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని వ్యతిరేకించండి

◆ రైతు వ్యతిరేక మోడీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**వరంగల్ వాయిస్, నర్సంపేట :** కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలని జాతీయ రైతు సంఘం సంఘం నాయకులు జగ్జిత్ సింగ్ దల్లెవాలే 44 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోనందున నిరసనగా బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా నేడు నర్సంపేట పట్టణం అంబేద్కర్ సెంటర్ లో ఏఐకేఎంఎస్ నాయకులు, కార్యకర్తలు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేఎం ఆధ్వర్యంలో ఆందోళన చేయగా ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకుని మూడు సంవత్సరాలు దాటింది. ఇదే సందర్భంలో మోడీ రైతులకు క్షమాపణ చెబుతూ కనీసం మద్దతు ద్వారా హక్కు చట్టం చేస్తామని ప్రకటించారు. కానీ, ఇప్పటివరకు దాని ఊసేత్తలేదు, పైగా మోడీ ప్రభుత్వం మరొక రూపంలో కార్పొరేట్ అనుకూల నూతన వ్యవసాయ విధానాన్ని తీసుకొస్తుంది. మద్దతు ధర హక్కు చట్టం కోసం పంజాబ్ లో గత



రెండు నెలలుగా రైతులు ఉద్యమాలు చేస్తుంటే అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారు. ప్రభుత్వం ఇదే విధానాలు కొనసాగిస్తే మళ్లీ దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పూలక్క, పీడీఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు రంజిత్, మాడ అశోక్, బుర్ర వీర స్వామి, భద్రాజి సోమయ్య, విజయ, సులోచన, లక్ష్మి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై బర్త్ డేలు చేసుకుంటే చర్యలు

## హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ కమిషనరేట్ పరిధిలో కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్ల సింగారం కెనాల్ కాల్వ పక్కన యువకులు పెద్ద ఎత్తున బర్త్ డే వేడుకలను చేస్తుండగా హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులకు ఇబ్బందిగా, రోడ్డు మీద పోయే వచ్చే వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగుతుందని, యువకులు వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి రోడ్డు పక్కన బర్త్ డేలు చేసుకునే వారికి వార్నింగ్ ఇచ్చారు. అలాగే హనుమకొండ సుబేదారి, కేయూ పోలీస్ స్టేషన్లు సంయుక్తంగా ఆపరేషన్ చేసి పెద్ద ఎత్తున యువకుల వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బర్త్ డే వేడుకలు చేసుకుంటూ రోడ్డు పక్కన గొడవలకు దిగినా, మద్యానికి బానిసలై రోడ్డుపైన, కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేసిన తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేయూ సీఐ రవికుమార్, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మహిళా దొంగల ముఠా అరెస్ట్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.8 లక్షల విలువ గల 17 1/2 తులాల బంగారం రికవరీ చేసినట్లు హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే వరంగల్ శివనగర్ కు చెందిన కడమంచి లక్ష్మమ్మ (50), తూర్పాటి రాజీ మేరీ, వైస్ (20), పర్వతం కనుక లక్ష్మి(19) అత్త, ఇద్దరు కోడళ్లు ఒక ముఠాగా ఏర్పడి విజయనగర్ కాలనీ, గోపాల్ పురం, భీమారం ఏరియాలో ఇనుప సామాను ఏరుకుంటూ ఇంటికి తాళం వేసిన ఇళ్లను గుర్తించి తాళాలను పగలగొట్టి బంగారు ఆభరణాలు, దొంగతనాలు చేస్తున్నారు. గతేడాది విజయనగర్ కాలనీలో సయ్యద్ ఆఫీస్, అనే వ్యక్తి కుటుంబ సభ్యులకు ఇంటికి తాళం వేసి వేరే ఊరికి వెళ్లినప్పుడు డిసెంబర్ 31, 2024లో వీరు ఆ ఇంటి తాళం పగలగొట్టి పదిహేడున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేయూసీ ఇన్ స్పెక్టర్ రవికుమార్, సీసీఎస్ ఇన్ స్పెక్టర్ పి.బాలాజీ వర్మ ప్రసాద్, రెండు బృందాలుగా ఏర్పడి సీసీ ఫుటేజీల ద్వారా లోకల్ ఇంటిలిజెన్స్ ద్వారా ఈ నేరస్తులను గుర్తించి భీమారం, జంక్షన్ వద్ద అరెస్టు చేసి వారి దగ్గర బంగారు ఆభరణ, చైన్, రింగులు రికవరీ చేసుకున్నారు. హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేటప్పుడు పక్క ఇండ్ల వారికి గాని, లోకల్ పోలీస్ వారికి తెలియజేయాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కేసును త్వరగా ఛేదించిన కేయూ ఇన్ స్పెక్టర్ రవికుమార్, సీసీఎస్ పి బాలాజీ వరప్రసాద్, ఎస్ఐ రవీందర్, శ్రీకాంత్ , పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# ఏఎంసీ డైరెక్టర్ కు సన్మానం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామ రామ్మూర్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. రామ్మూర్తిని సత్కరించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, పెదగాని సోమన్న, లింగాల వెంకట్ నారాయణ గౌడ్ , నూతన కంటి వీరన్న, విస్సంపెల్లి బాలకృష్ణ తదితరులున్నారు.

# జీపీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, నడికూడ :** గ్రామ పంచాయతీ కారోబార్, సిబ్బంది సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీవో చేతన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కారోబార్లు, మల్టీ పర్పస్ వర్కర్లు అందరికి ప్రతీ నెల మొదటి వారంలోనే వేతనాలు అందించడానికి కృషి చేస్తోందన్నారు. ఆ మేరకు సిబ్బంది కూడా పని వేళలు పాటించి పని చేస్తూ గ్రామాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ ఈజీఎస్ ఈసీ రజినీకాంత్ సంఘం జిల్లా అధ్యక్షుడు కూకట్ల కుమార స్వామి, మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్, పర్ష భాస్కర్, జిల్లా ఇంచార్జి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# దర్గా షరీఫ్ ఉత్సవాల్లో ఎంపీ, ఎమ్మెల్యే



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో బుధవారం ఊర్సు షరీఫ్ హజ్రత్ సయ్యద్ మదార్ షావలి రైమతుల్లా అలైహి దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దర్గా నిర్వాహకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దర్గా అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, వసతి గృహాల షెడ్డు ఏర్పాటుకు చేయాటకు సహకరిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మత సామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

# శబరిమల వెళ్లిన స్వాములకు సన్మానం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** కంచనపల్లి గ్రామం నుంచి శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనం కోసం జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ డీలక్స్ బస్సును బుక్ చేసుకుని శ్రీశైలం, మహానంది, కాణిపాకం, అరుణాచలం, గురువాయూర్, ఎరిమేలి ద్వారా శబరిమలై చేరుకొని తిరిగి త్రివేంద్రం, రామేశ్వరం, మధురై, కంచి, శ్రీకాళహస్తి ద్వారా 3600 కిలోమీటర్లు ప్రయాణించి కంచనపెల్లికి ఏడు రోజుల తరువాత ఈనెల 4న చేరుకోవడం జరిగింది. ఈ యాత్ర దిగ్విజయంగా ఎలాంటి అవాంతరాలు జరగకుండా క్షేమంగా చేరుకోవడంతో యాత్రకు వెళ్లి వచ్చిన స్వాములకు జనగామ డిపో మేనేజర్ స్వాతి సన్మానించారని డిపో ప్రతినిధి కుర్ర సురేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సుఖమంతమైనదని వచ్చే సంవత్సరం కూడా మేము ఆర్టీసీ బస్సులోనే వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకయ్య యాదమణి రావు, కిరణ్, రాజ్ కుమార్, భిక్షపతి, సంపత్ స్వాములు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి





తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లలో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ redco ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్లు తదితరులు ఉన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డీఎఫ్ఓ బి.విశాల్, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ దేసిరామ్ నాయక్ లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

# గౌతమ్ కాలేజీలో సైబర్ క్రైంపై అవగాహన

**వరంగల్ వాయిస్, కేయూ :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారంలో గల గౌతమ్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కేయూ ఇన్ స్పెక్టర్ ఎస్.రవి కుమార్ డిజిటల్ సైబర్ క్రైమ్స్ అరెస్ట్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ డిజిటల్ సైబర్ క్రైమ్స్ పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులనుంచి కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని ఓటీపీలు చెప్పకూడదని అన్నారు. ఫోన్ చేసే వ్యక్తుల గుర్తింపును తెలుసుకోవాలని అలాగే తప్పుడు సమాచారం ఇచ్చి నమ్మించే ప్రయత్నం చేస్తే వారి నమ్మకూడదన్నారు. అలాగే బ్యాంక్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతి



ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే రిపోర్టింగ్ పోర్టల్ cybercrime.gov.in లేదా టోల్ ఫ్రీ 1930కి ఫిర్యాదు చేయాలని ఇన్ స్పెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, కేయూ ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఐసీ ఏజెంట్ల సంకల్ప దీక్ష

## భద్రకాళి దేవాలయంలో పూజలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భద్రకాళి అమ్మ వారి సన్నిధిలో స్థానిక ఎల్ ఐసీ వరంగల్-2 బ్రాంచి ఏజెంట్స్ వారి యూనియన్ ఎల్ఐఏఎఫ్ఐ 1964 ఆధ్వర్యంలో బ్రాంచి ఎస్బీఎం, ఏబీఎంల సమక్షంలో వారి వ్యాపార అభివృద్ధి కోసం సంకల్ప దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్బీఎం మాట్లాడుతూ ఎల్ఐసీలో చాలా రకాల పాలసీలు ఉన్నాయని, వీటిని ప్రజలకు చేరువ చేసి బాగా అమ్మామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పబ్బ రాజా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తండ అశోక్, రాజిరెడ్డి, శ్రీనివాస చారి , శ్రీనివాస్, రఘునారెడ్డి, తిరుపతి, శ్రీను, సురేందర్, ఇంద్రారెడ్డి,



సంతోష్, సుధాకర్, ప్రభాకర్, సంపత్, మహిళా ఏజెంట్స్ ప్రతిమ, శ్రావణి, సునీత, సరితతో సహా సుమారు వంద మంది పాల్గొన్నారు .





WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, జనవరి 08, 2025

# టీచర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సురేష్ సేవలు అభినందనీయం




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్-మానస ఆర్థిక సహకారంతో దంతాలపల్లి మండలంలోని వాల్యా తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు, ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించిన మెటీరియల్, పండ్ల పంపిణీ కార్యక్రమం, వాల్యా తండా పాఠశాలకు కుర్చీల బహుకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తమ్మెర లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో బలహీన వర్గాల విద్యార్థులు విద్య అభ్యసిస్తారని, వారికి టీచర్స్ క్లబ్ వారు చేయూత అందించడం అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మానస ఆర్థిక సహకారంతో విద్యార్థులకు టై బెల్టు, ఇంగ్లీష్ సబ్జెక్టుకి సంబంధించిన మెటీరియల్, పాఠశాలకు కుర్చీలు అందించడం, పండ్ల పంపిణీ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.వేణుమాధవ్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, దాతలు సహకరించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలన్నారు. వాల్యా తండా పాఠశాలకు స్వంత ఖర్చుతో చింతల సురేష్ మానస విద్యార్థులకు టై, బెల్టు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ కు సంబంధించిన మెటీరియల్, పాఠశాలకు కుర్చీలు పంపిణీ చేయడం, ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కొరత తీర్చేందుకు టీచర్స్ క్లబ్ కృషి చేస్తుందని, విద్యార్థులు దాతలు అందించిన మెటీరియల్ సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్యా తండా ప్రధానపాధ్యాయురాలు ఏ.ప్రియాంక మాట్లాడుతూ టీచర్స్ లయన్స్ క్లబ్ వారు తమ పాఠశాలను గుర్తించి మా పాఠశాల పిల్లలకు టై, బెల్టు మెటీరియల్ అందించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ కార్యదర్శి వేలిదే సురేష్ కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్ రెడ్డి, క్లబ్ పూర్వ అధ్యక్షుడు రాయపల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు చింతారామయ్య, తోట రమేష్, ఇల్లందుల శ్రీనివాస్, ప్రభుత్వ ఉపాధ్యాయులు దొనికెన నగేష్ పాల్గొన్నారు.


# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

## సుబేదారి ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి




**వరంగల్ వాయిస్, సుబేదారి :** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత, పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని హంటర్ రోడ్డులోని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తి గత వివరాలను పంచుకోవద్దని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. విద్యార్థినిలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి కన్న తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని రామాలయం నుంచి బుధవారం అయ్యప్ప దీక్ష స్వాములు 26 మంది శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ముందుగా వారికి అయ్యప్ప గురు స్వామి ఇరుముళ్లు కట్టగా స్వామియే శరణమయ్యప్ప అంటూ నగర సంకీర్తన చేశారు. వారు అయ్యప్ప శ్లోకంతో గ్రామం మారుమోగగా గ్రామస్తులు భక్తి పరవశంతో పునీతులయ్యారు. ఈ సందర్భంగా దీక్ష స్వాముల బంధువులు, గ్రామస్తులు వారికి భక్తి శ్రద్ధలతో గ్రామం నుంచి శరణ గోశంతో శబరిమలకు సాగనంపారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మంగళవారం 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, 6వ డివిజన్ గౌరవ అధ్యక్షులు రెడ్డి రాజేశ్వర్, అధ్యక్షులు మడిపెల్లి సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్ కుమార్, రాపర్తి రాజేందర్, శ్రవణ్, హరీష్ పాల్గొన్నారు.

# ఘనంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని వర్సటైల్ స్కూల్ లో పిల్లలకు రోడ్డు సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలాలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, జనవరి 15 నుంచి ఫిబ్రవరి 14, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదవాలి

## తల్లిదండ్రుల పేరు నిలపాలి

## లయన్స్ క్లబ్ జిల్లా రెండో ఉప గవర్నర్ సుధాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, దుగ్గొండి :** మండలంలోని నాచనపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం థౌజండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ హరికిషన్ రెడ్డి సౌజన్యంతో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రెండవ ఉపగవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని విద్యార్థులు కష్టపడి చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు. క్లబ్ అధ్యక్షులు లయన్ చొప్పరి సోమయ్య మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్య రంగాలలో అవసరార్థులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత లయన్ పరికిపండ్ల వేణు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షల్లో విజయం సాధించాలని అనేక మెలకువలను విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీను, గీత, సుమలత, సుధీర్, మాధవరావు, కమల, మాధవి, వెంకన్న, ప్రదీప్ పాల్గొన్నారు.

# కర్కపల్లి - సబ్బిడికుంట పనులను ప్రారంభించాలి

## మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



**వరంగల్ వాయిస్, గణపురం :** జిల్లాలో 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు గణపురం మండలం కర్కపల్లిలో పూర్తిగా దెబ్బతిన్న సబ్బిడికుంట (ఉడుగుల కుంట) పనులను ప్రారంభించాలని గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సబ్బిడీకుంట కొట్టుకుపోయి 20 నెలలు అవుతోంది. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిధులు కేటాయించిన ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడం విడ్డూరమని, రైతులపై ప్రభుత్వం ఇంత చిన్నచూపు సరికాదని, సుమారు 80 లక్షల రూపాయల నిధులతో టెండర్ అయినప్పటికి పనులు ప్రారంభించడంలో జాప్యం చేస్తున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# నాణ్యమైన ఆహారం అందించాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని చింత నెక్కొండ గ్రామంలోని ఉన్నత పాఠశాలను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ సందర్శించారు. పారిశుద్ధ్య పనులు, పిల్లలకు తాగునీరు, నాణ్యమైన ఆహారం అందించాలని, పాఠశాలలో మెనూ లిస్టు ప్రకారం విద్యార్థులకు నాణ్యతమైన కూరగాయలతో కూడిన భోజనం అందించాలన్నారు. పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులకు నాణ్యతమైన విద్య, భోజన వసతి కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రతి స్కూల్లో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, అదనపు గదులు నిర్మించడం జరుగుతుందని గత ప్రభుత్వం కంటే మా ప్రభుత్వంలో నాణ్యతమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరిగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చెవులపల్లి చలపతిరావు, డైరెక్టర్ భిక్షపతి, వంగ సైదులు, గొర్ల మల్లయ్య, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** గ్రామాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా రాయపర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సుమారు పది లక్షల రూపాయల విలువ గల అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్రదేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్రావు, ఏఎంసీ డైరెక్టర్ బోగం కమల, కాంగ్రెస్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి, పర్నెం తిరుపతిరెడ్డి, పర్నెం మల్లారెడ్డి, గాదె శంకరయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం దేవేందర్ రెడ్డి, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు దుస్తుల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి స్థానిక డివిజన్ లోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో దాసరి వాడ కళ్యాణి, భగత్ సింగ్ నగర్ శ్రీలత, జ్యోతి నగర్ సరిత, వీరన్న కుంట స్వరూప రాణి, ఎస్ఆర్ఆర్ తోట సీహెచ్ సునీత, సరే తోట బీరన్నకుంట విజయలక్ష్మి, విమ్స్ కాలేజ్ సబిత అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకి దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న చిన్న పిల్లలు అంగన్వాడీ కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టిక ఆహారం పిల్లలకి మానసికంగా తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు అంగన్వాడీ సెంటర్లలోని టీచర్లు, స్థానిక గర్భిణీలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే 95 శాతం పూర్తి

## 10 వరకు వలస వెళ్లినవారు దరఖాస్తులు చేసుకోవాలి

## ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలో 95శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ తెలిపారు. ఇంకా 5శాతం మిగిలి ఉండగా దూర ప్రాంతంలో ఉండగా అలాగే వలస వెళ్లి దరఖాస్తులు చేసుకోలేని వాళ్లు ఈనెల 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కాగా, మండలంలో 11,297 ఇల్లు ఉండగా 10,650 ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. సర్వేను వేగంగా పూర్తి చేస్తున్నందుకు సంబంధిత సిబ్బందిని ఎంపీడీవో భాస్కర్ అభినందించారు. దరఖాస్తు చేసుకోవాలని అనుకున్న వారు పంచాయతీ కార్యదర్శికి ఆధార్ కార్డు పేరు నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# రామాలయానికి రేకుల షెడ్డు



**వరంగల్ వాయిస్, గణపురం :** గణపురంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థానానికి రేకుల షెడ్డును దాతలు బహుకరించినట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రేకుల షెడ్డును బహుకరించిన దాతలకు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపెల్లి గోవర్ధన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మచ్చలేని వ్యక్తి తాబేటి రాజేంద్రం

➲ ఘనంగా రాజేందర్ ఉద్యోగ విరమణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తాబేటి రాజేందర్ (రాజేంద్రం) పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభను మంగళవారం హనుమకొండ లస్కర్ బజార్ లోని ప్రభుత్వ అభ్యసన్నోత పాఠశాలలో ప్ర ధా నో పా ధ్యా యు లు , ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఘనంగా నిర్వహించడం జరిగింది. తాబేటి రాజేంద్రం సిద్ధాపూర్ లోని జనవరి 1, 1964లో తాబేటి నర్సయ్య– వీరమ్మలకు నాల్గవ సంతానంగా జన్మించాడు. ఆయన ప్రాథమిక విద్య స్థానిక పాఠశాలలో 1 నుంచి 7వ తరగతి వరకు సిద్ధాపూర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హనుమకొండలో 8 నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం గావించారు. ఆ తదుపరి జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తిచేసి, కాకతీయ డిగ్రీ కళాశాలలో బీ.కామ్ డిగ్రీ చదివారు. మహారాష్ట్రలోని అమరావతి యూనివర్సిటీలో బీ.పీ.ఈ.డీ. క్రీడా విద్యగావించారు. వెనువెంటనే మరాట్వాడ యూనివర్సిటీలో యం.పీ.ఈ.డీ పట్టాదార్ అయ్యారు. చదువుపై ఎక్కువ మక్కువతో, జ్ఞాన పిపాసతో కాకతీయ యూనివర్సిటీలో ఎం.ఏ. (తెలుగు) చేశారు. నూతనంగా ఏదో ఒకటి సాధించి వారి గ్రామంలో నూతన అధ్యాయం సృష్టించాలని తపించి కొంతకాలం ప్రైవేట్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా చేస్తున్న క్రమంలో 1992లో డీఎస్సీ పడగానే కసితో కృషిచేసి అందులో జిల్లా మొదటి ర్యాంక్ సాధించి, 1993లో వ్యాయామ ఉపాధ్యాయులుగా (పీఈటీ) గా మొదటి నియామకం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాజీపేట (బాలుర)లో 1998 వరకు శక్తివంచన లేకుండా పని చేసినందుకు ఆ పాఠశాల నుండి అథ్లెటిక్ లో 20 మంది క్రీడాకారులు జాతీయస్థాయి వివిధ రంగాలలో రాణించారు. 1998 నుండి 2009 వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాలెంలో తమ విధిని కాయం మరిచి కష్టించారు. పాలెం పాఠశాల నుంచి 100 మంది వరకు బాక్సింగ్, హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్, అథ్లెటిక్స్ లో జాతీయ ఆటగాళ్లుగా తీర్చిదిద్దారు. 2009 లో బదిలీయై మూడు నెలలు ప్ర.ఉ.పా. ములుగులో సేవలు అందించారు. మరలా 2009 అక్టోబర్ లో పదోన్నతిపై ప్రభుత్వ ఉన్నత పాఠశాల హనుమకొండకు వచ్చి 2018 వరకు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు. తదుపరి 2018 నుంచి 2022 వరకు ప్ర.ఉ.పా.శంభునిపేటలో ఉన్నతమైన సేవలందించారు. 2022 జనవరి నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రభుత్వ అభ్యసనోన్నత పాఠశాలలో ఆదర్శమైన సేవలందించారు. వారి సేవలను గుర్తించి 2022లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యాశాఖ వారు సత్కరించారు.





### స్థిత ప్రజ్ఞులు..

రాజేంద్రం ప్రతి క్షణం పిల్లలు ఏ విధంగా ఆడాలి, ఏ ఆటలో రాణిచగలరు. ఏ స్థాయి వరకు ఆడతారో తెలిసిన స్థిత ప్రజ్ఞులు వారు వందల మందిని రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించి, రాటుతేలి, జాతీయ స్థాయిలో కుడా ఆ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో యోగితారెడ్డి, ఈ.నరేష్, అహ్మద్, శివకుమార్, సందీష్, సురేష్ లాంటివారు అంతర్జాతీయ స్థాయిలో కెనడా, మలేషియా, జపాన్, సింగపూర్ లాంటి దేశాలల్లో తమ ప్రతిభను చాటారు. ఇవి వారి యొక్క కీర్తి కిరీటంలో వజ్రాలు. చీదరించుకునే వారిని కుడా ఆదరించి మక్కువతో అక్కున చేర్చుకున్న ఆదర్శ పురుషుడివి ఎంతో మందికి ఆర్థికంగా ఆదరించి, ఆటలలో, 'చదువులల్లో, ఉద్యోగాలల్లో రాణించేటట్లుగా ఉద్యోగంలో చేరిన నుండి ఉద్యోగ విరమణ వరకు కొనసాగించారు. ఇవన్నీ వారి లోని మానవతకు మచ్చుతునక వృత్తిధర్మంలో ఎంతో నేర్పుతో, ఓర్పుతో సేవలందించారు. ఈ సందర్భంగా సన్మాన సభలో రాజేంద్రం ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ వారు ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి గృహస్థధర్మాన్ని కూడా ఆదర్శవంతంగా నిర్వర్తించారని పదవీ విరమణ అనంతరం పిల్లా పాపలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవితాంతం వరకు సంతోషంగా ఉండాలని ఆ పరమేశ్వరున్ని కోరుకుంటూ... శతమానం భవతి అంటూ వారిని అభినందించారు.

### సత్కరించిన మాజీ ఎమ్మెల్యే దాస్యం..

మాజీ ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ తాబేటి రాజేంద్రం మచ్చ లేని వ్యక్తి అని విద్యార్థులకు ఆటలలో క్రమశిక్షణతో అవగాహన కలిపించేవారని అన్నారు. తమ వృత్తి లో ఎంతో ఓర్పు, నేర్పు తో సేవలందించారని గుర్తు చేశారు. వారు వారి కుటుంబ సభ్యులు జీవితాంతం వరకు సంతోషంగా ఉండాలని కోరారు. అనంతరం రాజేంద్రం ను దాస్యం వినయ్ భాస్కర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు పెద్ద కూతురు – అల్లుడు ఐలి శ్రావణి – వంశీకృష్ణ, చిన్న కూతురు – అల్లుడు బొల్లపెల్లి చందన–రఘు, కొడుకు–కోడలు తాబేటి మౌనిక సతీష్, మనుమలు–మనుమరాళ్లు విఘ్నేష్, అర్విక్, శ్రీ సాన్వి, సమన్విత, శ్రీ లీనా, అన్విక, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.




# షీ టీం అవగాహన సదస్సు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సీఐ కె.సుజాత అన్నారు. మంగళవారం కాకతీయ మహిళ జూనియర్ కాలేజీ లో దాదాపు 300 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్ సుజాత పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్ టీ–సేఫ్ ఆప్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, టి –సేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు,



కుటుంబ సభ్యులతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మహిళా జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ బి.సంజీవయ్య, అనూష, ప్రవళిక, జ్యోతి, సబితా, షీ టీమ్ ఎస్ఐ కంచి విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ సువార్త తదితరులు పాల్గొన్నారు.




ఆయన పేదల డాక్టర్, నిరుపేదల సంపూర్ణ ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తుంటారు. ప్రభుత్వ వైద్యుడిగా గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్న ఆయనే.. వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల **ప్రొఫెసర్ మడిపెద్ది వెంకన్న (ఎం.వెంకన్న)**. కొందరి లక్ష్యాలు చిన్నప్పుడే ఖరారవుతాయి. కొందరివి.. కాలానుగుణంగా మారిపోతుంటాయి. డాక్టర్ వెంకన్న ప్రయాణం అంతే!.. విద్యార్థి దశలో ఆయనకు ప్రతి అడుగు కష్టమైంది. జీవితంలో కష్టాలు వచ్చాయని కుంగిపోలేదు. ఆత్మస్థైర్యాన్ని ఆలంబనగా చేసుకున్నారు. కష్టపడి చదివారు. ప్రభుత్వ డాక్టర్ గా నిలదొక్కుకుని ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారు.

- సేవే ఆయన మార్గం
- వెంకన్న ఎదిగిన తీరు అసామాన్యం
- వైద్యుడిగా పేదల గుండెల్లో చెరగని ముద్ర



గడ్డం కేశవమూర్తి

# పేదల ఆరాధ్యుడు.. డాక్టర్ మడిపెద్ది వెంకన్న



నాడీ పట్టుకుంటే చాలు.. వందలు, వేలల్లో వసూలు చేస్తున్న రోజులు ఇవి. రోగం నిర్ధారణ అయ్యే లోపే జేబులు గుల్ల చేస్తున్న కార్పొరేట్ ఆసుపత్రుల కాలమిది. కానీ, డాక్టర్ వెంకన్న.. వైద్యం వ్యాపారంగా మారిన నేటి పరిస్థితుల్లో కూడా వృత్తినే దైవంగా భావించి పేదలకు వైద్య సేవలు అందిస్తున్నారు. కోవిడ్, లాక్ డౌన్ సమయంలోను విశ్రమించక గడపగడపకు చేరువైన డాక్టర్ ఎం.వెంకన్న నిస్వార్థ సేవా మార్గం ఇది! నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ పేదల డాక్టర్ గా పేరు గడించిన ఎం.వెంకన్న ఎందరికో స్ఫూర్తి!

## ఒక లక్ష్యం.. ఉన్నతమైన సంకల్పం..

గ్రామీణ పేదలకు మంచి వైద్యం అందించాలనే భావనే ఇంధనమై ఆయనను నడిపిస్తుంది. వీరిది నిరు పేద కుటుంబం. స్వతహాగా రజక కులం కాబట్టి వీరి అమ్మానాన్నల సంపాదన చాలా తక్కువ. అయినా.. వెంకన్నను ఉన్నత చదువులు చదివించాలనేది వారి పట్టుదల. దానికోసం అహర్నిశలు శ్రమించారు. తల్లిదండ్రులు ఎదుర్కొన్న కష్టాలను చూసి ఏనాడు నిరుత్సాహపడకుండా కష్టపడి చదువుకున్నారు. తల్లిదండ్రులు అనుకున్నట్టే ఆయన వైద్య విద్యను అభ్యసించారు. పేదరికాన్ని అనుభవిస్తూనే.. సంప్రదాయ కట్టుబాట్లను అనుసరిస్తూనే.. వెంకన్న క్రమశిక్షణతో నడుచుకొని చదవడం వల్లే ఇది సాధ్యమైంది. ఆయన సతీమణి హేమ కూడా వెంకన్న కష్టాలను చూసి ఏనాడు వెరవలేదు. తీవ్ర అనారోగ్యం పాలైన అత్తమామలకు సేవలు చేసి తన ధర్మాన్ని చాటుకున్నారు.

## బాల్యం.. విద్యాభ్యాసం

ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీ రామగిరి గ్రామంలో 1968 ఏప్రిల్ 12న మడిపెద్ది ముత్తమ్మ, రాములు దంపతులకు వెంకన్న జన్మించారు. వీరి అన్నలు గుట్టయ్య, బిక్షపతి గ్రామంలో వ్యవసాయ పనులు చూస్తున్నారు.1993 మార్చి 11న సైనాల గ్రామానికి చెందిన మేనమామ కూతురు హేమను వివాహం చేసుకున్నారు. వీరికి కూతురు తేజస్విని, కుమారుడు విరంచి ఉన్నారు. ఇద్దరు కూడా వైద్య విద్యను అభ్యసించారు. వెంకన్న ప్రాథమిక విద్య శ్రీ రామగిరిలో, పదో తరగతి మునిగలవీడు హైస్కూల్ లో చదివారు. మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ అభ్యసించారు. వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంఎస్ (జనరల్) పూర్తి చేశారు. డాక్టర్ వెంకన్న గొప్ప షటిల్ క్రీడాకారుడు. సహచరులు, మిత్రులందరితో సరదాగా నవ్విస్తూ ఉంటారు. అందరూ అతన్ని చోటా వెంకటేష్ గా సంబోధిస్తారు.



## ఉద్యోగ ప్రస్థానం..

డాక్టర్ వెంకన్న 1998 నవంబర్ 1న కరీంనగర్ జిల్లా బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తొలుత సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా బాధ్యతలు చేపట్టారు. అక్కడ ఐదున్నర సంవత్సరాలు వైద్య సేవలు అందించారు. ఇన్ సర్వీసు కోటాలో ఎంఎస్ జనరల్ పూర్తి చేశారు. 2007 నవంబర్ 4న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధుల్లో చేరారు. పది సంవత్సరాల పాటు సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన తర్వాత 2017లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొంది 2021 వరకు ఎంజీఎంలోనే విధులు నిర్వర్తించారు. అనంతరం 2021 డిసెంబర్ మాసంలో ప్రొఫెసర్ గా బాధ్యతలు చేపట్టి 2024 జులై 22 వరకు ఎంజీఎంలోనే పనిచేశారు. 2024 జూలై 23 నుంచి వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో సర్జరీ విభాగంలో ప్రొఫెసర్ గా వెంకన్న విధులు నిర్వర్తిస్తున్నారు. కాకతీయ మెడికల్ కళాశాలలో వైద్య గురువు డాక్టర్ అప్పాల సుధాకర్ శిష్యరికంలో పూర్తి తర్ఫీదు పొందారు. ఇప్పటికీ ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ ముందుకెళ్తున్నారు. డాక్టర్ సుధాకర్ ను స్ఫూర్తిగా తీసుకున్న వెంకన్న ప్రభుత్వ వైద్యుడిగా విధుల్లో చేరిన తొలి రోజు నుంచే నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో విశిష్ట సేవలు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు పూర్తి భరోసా కల్పించడమే గాక, తానున్నానంటూ ధైర్యం కల్పిస్తారు. చిన్న రోగమైన నిర్లక్ష్యం చేయవద్దని హితబోధ చేస్తారు. రోగం ముదిరి పాకాన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెబుతారు. డాక్టర్ వెంకన్న తన సర్వీసులో ఇప్పటివరకు 15 వేల ఆపరేషన్లు చేసి అందరితో శభాష్ అనిపించుకున్నారు.







# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించాలి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**వరంగల్ వాయిస్, బొల్లికుంట :** ప్రస్తుతం దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని, విద్యార్థులు, యువత ఎక్కువగా మాదక ద్రవ్యాలకు బానిసవుతున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. అయితే డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని ఆమె పిలుపునిచ్చారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ఒక రోజు డ్రగ్ అవేర్ నెస్ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే అవగాహన ముఖ్యమని తెలిపారు. ఒకప్పుడు అభివృద్ధి చెందిన నాగరాలకే పరిమితమైన డ్రగ్స్ ఇప్పుడు మారుమూల గ్రామాలకు చేరుకోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం ఏ చిన్న సందర్భం అయినా సెలెబ్రేట్ చేసుకోవడం అలవాటైందని, మత్తు పానియాలు, మాదక ద్రవ్యాలు ఉంటేనే సెలెబ్రేషన్ అనే విధంగా నేటి యువత ఆలోచిస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస అయితే నియంత్రణ కోల్పోతామని దానివల్ల అనేక నేరాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దారితిస్తోందని తెలిపారు. ఒకసారి డ్రగ్స్ కి బానిస అయితే బయట పడటం చాలా కష్టమని, దానివల్ల జీవితమే నాశనం అవుతుందన్నారు. ముఖ్యంగా యువత ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని దానికి అనుగుణంగా ఆలోచన చేస్తూ ఆ లక్ష్యాన్ని సాధించుకునే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. డ్రగ్స్ అంటే కేవలం గంజాయి, కోకైన్ వంటివి మాత్రమే కాదని ఆల్కహాల్, సిగరెట్ కూడా డ్రగ్స్ కిందకే వస్తాయని తెలిపారు. ముందుగా సరదాగా మొదలు పెట్టి తర్వాత వాటికి బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికీ దూరంగా ఉండాలంటే మన మీద మనకు నియంత్రణ ఉండాలన్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారు చెడు మార్గల్లోకి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత వారిదే అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్, నార్కోటిక్, ఇతర జిల్లా అధికారులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మిర్చి రైతులకు అవగాహన

- యార్డును సందర్శించిన రీజినల్ జాయింట్ డైరెక్టర్
- పాల్గొన్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రైతులు పండించిన పంటను విక్రయించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే గిట్టుబాటు ధర లభిస్తుందని మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఉదయం ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల, ఛాంబర్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డితో కలిసి రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ మిర్చి యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు బస్తాలో 45 కిలోల కంటే ఎక్కువ వజనుతో మిర్చీ తీసుకొస్తే సరుకు దెబ్బతింటుందన్నారు. తేమ ఎక్కువగా లేకుండా సరుకును రైతులు పొలంలోనే ఆరబెట్టి మార్కెట్ కు తీసుకురావాలని సూచించారు. ఈ విషయాన్ని రైతులు గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు, అడ్తి, మిర్చి సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

- ఒప్పించిన టీజీపీఏ | వేదికపైనుంచే ప్రకటన

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఫార్మసిస్టుల సమస్యలన్నీ నెల రోజుల్లోనే పరిష్కరిస్తానంటూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చినట్లు టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ ప్రకటించారు. హైదరాబాద్ లోని డాక్టర్ ఎంఆర్సీ హెచ్ ఆర్ డీ భవన్ లో వైద్య ఆరోగ్య శాఖ, ఫార్మసిస్ట్స్ సమస్యలపై జరిగిన అఫిషియల్ సమీక్షా సమావేశంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో మొదటి సారి మంత్రి దృష్టికి తీసుకుపోయి నెల రోజుల్లోనే పరిష్కారం చేస్తానంటూ స్వయంగా ప్రకటింప చేయడంలో టీడీపీఏ స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ సఫలీకృతులయ్యారు. ఈ సందర్భంగా 20 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి ఇవ్వగా వాటిని నెల రోజుల్లో పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చినట్లు బత్తిని సుదర్శన్ గౌడ్ తెలిపారు.



# ప్రియాంకపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- రమేష్ బీదూరిని సస్పెండ్ చేయాలి
- టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో నిరసన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు రమేష్ బీదూరిపై చర్యలు తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ స్టేషన్ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. కొండా దంపతుల ఆదేశం మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రమేష్ బీదురిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. సాటి మహిళపై అనుచిత వాఖ్యలు చేసినవారే రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మ దహనాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, ఎర్రం కమల్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు గూడ శారద, పొడిశెట్టి సరళ దేవి, గూడ రమ్య, నాయకులు పోలేపాక విశాల్ బాబు, కొమ్ము అమర్, పోలే పాక యాకూబ్, దౌడు నాగరాజ్, షాబాది యోగి, మంద యశ్వంత్, సేన షాబాద్ రుణదీప్, పోలే పాక అరుణ్, ఎర్రం అభిషేక్, ఊడపల్లి రవి, శ్రీకాంత్, సలీం, బిక్షపతి, కుమారస్వామి, నరేండ్ల స్వప్న, గిర్ర శారద, సరిత, రజియా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# వసూల్ రాజా..

## రవాణా శాఖలో ఆగని దందా




**వరంగల్ వాయిస్, జయశంకర్ జిల్లా :** జిల్లా కేంద్రంలోని రవాణా కార్యాలయంలోకి వెళ్లాలంటేనే వాహనదారులు భయానికి గురి అవుతున్నారు. ఒక్కో వాహనానికి ఒక రేట్ ఫిక్స్ చేశారు. ఈ క్రమంలో వాహనదారులు అన్ని ఆన్లైన్ ఫీజులు కట్టుకొని వెళ్లినప్పటికీ ముడుపులు చెల్లించాలంటూ నిబంధన పెట్టారు. లేదంటే వాహనాలు ఐతే రిజిస్ట్రేషన్, లైసెన్స్ దారులు ఐతే వారి పత్రాలతో వెనక్కి వెళ్యాలిసిందే. ఏవరు పట్టించుకునే నాథుడు లేడంటూ వాపోతున్నారు. ద్విచక్రా వాహనం రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రూ.700, కారుకి రూ.1000, వెహికల్ ట్రాన్స్ఫర్ చేస్తే రూ.500, లెర్నింగ్ లైసెన్స్ తీసుకోవాలంటే అదనంగా రూ.1000 ఇలా ఎంతో మందిని వాహనదారులను డబ్బులు లాగుతున్నారు. వీరిని పై అధికారులు అసలు పట్టించుకోరట. ఒక వాహనం ఇతర జిల్లాలకు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వడానికి కనీసం రూ.1000నుంచి రూ.1500 మధ్య డబ్బులు ఇవ్వాల్సిందేనట.

# బీజేపీ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

## జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేపీ రాష్ట్ర కార్యాలయం శ్యామ ప్రసాద్ ముఖర్జీ భవన్ పై దాడి చేయడం హేయమైన చర్య అని ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ఒక ప్రకటనలో ఖండించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఓ నలుగురు చిల్లర గాళ్లని పార్టీ ఆఫీసు మీదికి పంపి పైశాచిక ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. మీ ఉడత ఊపులకు భయపడేటోడు ఎవడూ లేడిక్కడ అన్నారు. నీ మోసపు హామీలను, అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి చేస్తున్న చిల్లర రాజకీయాలను తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. నువ్వు ఎన్ని వేషాలు వేసిన నిన్ను, కాంగ్రెస్ పార్టీని, నీ ప్రభుత్వాన్ని బీజేపీ బొంద పెడుతోందన్నారు. మీ వెంట పడుతది ఖబర్దార్ రేవంత్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇటువంటి హింసాత్మక చర్యలు ప్రజాస్వామ్య సమాజంలో ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ సిగ్గుమాలిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వ్యూహాలకు బీజేపీ బెదరదు అని, ఇలాంటి రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటే బీజేపీ కూడా దీటుగా సమాదానం చెబుతుందని హెచ్చరించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com